క్లుప్తంగా

సీఎం జగన్‌కు ఆహ్వానం



సీఎం జగన్ దంపతులకు పెళ్లి పత్రికను అందజేస్తున్న ఎమ్మెల్యే రాజా, విజయలక్ష్మి

రాజానగరం: వైఎస్సార్ సీపీ గోదావరి జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్ జక్కంపూడి గణేష్ వివాహ ఆహ్వాన పత్రికను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దంపతులకు స్థానిక ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా కుటుంబ సమేతంగా అందజేశారు. తన మాతృమూర్తి, వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి, సతీమణి డాక్టర్ రాజశ్రీ, సోదరి సింధూతో కలిసి బుధవారం ఆయన తాడేపల్లి వెళ్లారు. అక్టోబర్ 26న దివాన్ చెరువులోని డీబీవీ రాజు లేఅవుట్‌లో జరిగే పెళ్లి రిసెప్షన్‌కు రావాలని ఆహ్వానించారు.

ప్రణాళిక, కృషితోనే లక్ష్య సాధన

రాజానగరం: ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు సరైన ప్రణాళిక, అందుకు అవసరమైన కృషి ఉండాలని ఆదికవి నన్నయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ అన్నారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో బీటెక్ ఫస్టియర్‌లో ప్రవేశించిన విద్యార్థులతో బుధవారం దీక్షారంభ్ కార్యక్రమం నిర్వహించారు. జూనియర్ల విద్యార్థులకు సీనియర్లు మార్గదర్శకులుగా నిలబడి, వారి లక్ష్యసాధనకు తోడ్పడాలని సూచించారు. క్రమశిక్షణతో కూడిన విద్య సమాజంలో ఉన్నత స్థాయిని చేరుకునేందుకు ఉపయోగపడుతుందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వెంకటేశ్వర్రావు, ఆచార్య కేవీ రావు, ఆచార్య ఎస్‌వీఎల్ నరసింహం, ఆచార్య పి.సురేష్ వర్మ, డాక్టర్ వి.పెర్సిస్, డాక్టర్ తలారి వాసు తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యంతో వికాసం

రాజానగరం: మానసిక ఆరోగ్యం బాగుంటేనే మనిషి వికాసం సాధ్యమవుతుందని రాజమహేంద్రవరంలోని జిల్లా మానసిక ఆరోగ్య కేంద్రం సైక్రియాటిస్ట్ డాక్టర్ తేతలి రామారెడ్డి అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా గైట్ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆందోళన, నిస్పృహ, ఒత్తిడిని అధిగమించడం ద్వారా మానసిక ఆరోగ్యాన్ని పొందవచ్చన్నారు. ఇందుకోసం నిత్యం యోగా, వ్యాయామం చేస్తూ, మిత్రులతో గడపడం, సంగీతం వినడం చేస్తుండాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వల్లీమాధవి, ఎన్ఎస్ఎస్ పీఓలు ఎంవీఎస్ కుమార్, షేక్ మీరా (గైట్ ఫార్మసీ), విద్యార్థులు పాల్గొన్నారు.

వరి పొలాల పరిశీలన

గోకవరం: మండలంలోని గాదెలపాలెం, గోపాలపురం గ్రామాల్లో ఎంటీయూ 1318 రకం వరి సాగు చేసిన పొలాలను బుధవారం మారుటేరు ప్రిన్సిపల్ శాస్త్రవేత్త రమణ, పెద్దాపురం ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు మునిరత్నం, నందకిశోర్‌సుధీర్ పరిశీలించారు. కోరుకొండ ఏడీఏ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో వరి సాగును పరిశీలించారు. సాగులో కేళీల శాతాన్ని లెక్కించారు. రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏఓ రాజరాజేశ్వరి, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

నాటుసారా ధ్వంసం

రంగంపేట: స్థానిక సెబ్ అధికారులు మండలంలోని పలు గ్రామాల్లో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న సారా, మద్యాన్ని బుధవారం ధ్వంసం చేశారు. అనంతరం సెబ్ సీఐ జి.వెంకటలక్ష్మి మాట్లాడుతూ విజయవాడ సెబ్ డిప్యూటీ కమిషనర్ ఉత్తర్వుల మేరకు, రాజమహేంద్రవరం డీఎస్ఈఓ, అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు మండలంలోని 16 సారా కేసుల్లో పట్టుబడిన 189.6 లీటర్ల సారా, 8 కేసుల్లో పట్టుబడిన 44 అక్రమ మద్యం బాటిళ్లలోని మద్యాన్ని బుధవారం స్థానిక సెబ్ స్టేషన్ వద్ద మధ్యవర్తుల సమక్షంలో ధ్వంసం చేశారు.

న్యాయవాదులకు మద్దతు

గోకవరం: కోర్టులో దాఖలు చేసే ప్రతి మధ్యంతర పిటీషన్‌పై రూ.20 విలువ గల వెల్ఫేర్ స్టాంపు అంటించాలనే నిబంధనలకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు చేస్తున్న పోరాటానికి వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ జోనల్ ఇన్‌చార్జి గుల్లా ఏడుకొండలు మద్దతు తెలిపారు. బుధవారం గోకవరంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ న్యాయవాదుల అభిప్రాయాలను సేకరించిన తరువాత ఏకాభిప్రాయంతోనే ప్రభుత్వం చట్ట సవరణ చేసిందన్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం పాత్ర ఏమీ లేదన్నారు. న్యాయవాదుల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు.

బంగారు ఆభరణాల బ్యాగ్ మాయం

సీతానగరం: గ్రామానికి చెందిన అడబాల అనుపమ బుధవారం తిరుపతికి బయలుదేరారు. తన 40 కాసుల బంగారు ఆభరణాలు బ్యాగులో పెట్టుకుని సీతానగరంలో ఆటో ఎక్కారు. బ్యాగ్‌ను ఆటో వెనుక భాగంలో ఉంచారు. రఘుదేవపురం కోట దుర్గమ్మ ఆలయం వద్ద చూడగా బ్యాగ్ కనిపించలేదు. దీనితో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

అతివేగం.. అనుకోని ప్రమాదం

- జంక్షన్లలో తరచూ ఘటనలు
- ప్రయాణమంటేనే భయం భయం

రాజానగరం: జాతీయ రహదారిపై పరిసర గ్రామాల రోడ్లను కలుపుతూ ఏర్పాటు చేసిన కూడళ్లలోనూ వాహనచోదకులు వేగాన్ని ప్రయాణించడమే రోడ్డు ప్రమాదాలకు ఎక్కువగా కారణమవుతోంది. జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనాలకు వేగ నియంత్రణ లేకపోవడంతో పాటు పక్క రోడ్ల నుంచి జాతీయ రహదారి పైకి వచ్చే వాహనాలు కూడా అదే వేగంతో రావడం కూడా కారణమే. అలాగే కూడళ్లను కొన్ని ప్రాంతాల్లో వ్యాపారులు ఆక్రమించడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. వీటితో పాటు ప్రమాదాలను నియంత్రించే విధంగా చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఎక్కడైనా ప్రమాదాలు జరిగినప్పుడు చూపించే హడావుడి ఆపై కనిపించకపోవడం, కనీసం కూడళ్లలో ఆక్రమణలను, రోడ్లపైకి చొచ్చుకువచ్చే వ్యాపారులను అడ్డుకోలేకపోవడం ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి.

తరచూ ప్రమాదాలు

16వ నంబరు జాతీయ రహదారిపై లాలాచెరువు, దివాన్ చెరువు, రాజానగరం ఏడీబీ రోడ్డు, వైఎస్సార్, తూర్పుగానుగూడెం జంక్షన్ల వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. దివాన్ చెరువు కూడలిలో బైకుపై రోడ్డు క్రాస్ చేస్తున్న వ్యక్తి.. దూరంగా జాతీయ రహదారిపై లారీ వస్తున్నా నిర్లక్ష్యంతో ముందుకు వెళ్లడంతో ఆ లారీ ఢీకొని ప్రాణాలు కోల్పోయాడు. ఇటువంటి సంఘటనలు ఎన్ని జరుగుతున్నా కొందరు వాహనచోదకులలో ఏ విధమైన మార్పు రావడం లేదు.



దివాన్‌చెరువు జంక్షన్‌లో వాహనాల రద్దీ

నామమాత్రంగా గస్తీ

దివాన్ చెరువు జంక్షన్‌లో బొమ్మూరు పోలీసులు ఒకరిద్దరు నిత్యం సాయంత్రం సమయంలో గస్తీ కాస్తూ ప్రమాదాలను కొంత వరకూ నివారించే ప్రయత్నం చేస్తున్నారు. మిగిలిన ప్రాంతాల్లో ఆయా పోలీసు బాస్‌లు జంక్షన్ల సంగతి తమకు సంబంధం లేదనే రీతిలో నిర్లక్ష్యం చూపడం ప్రమాదాలకు తావిస్తోంది. పోలీసుల నియంత్రణ లేకపోవడంతో పాటు ఈ ప్రాంతాల్లో రాత్రి సమయాల్లో లైటింగ్ లేకపోవడం కూడా ప్రమాదాలకు కారణమవుతోంది. రాజానగరం– ఏడీబీ రోడ్డు, రాజానగరం – నరేంద్రపురం, తూర్పుగానుగూడెం, సూర్యారావుపేట, దివాన్ చెరువు, ఆటోనగర్, లాలా చెరువు కూడళ్లు ప్రమాదాలకు తావిచ్చేలా ఉన్నాయి.

లైట్లు ఏర్పాటు చేయాలి

జాతీయ రహదారిపై అన్నిచోట్లా సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేశారు గానీ, దివాన్ చెరువులో మాత్రం ఇప్పటికీ లేదు. ఇది కూడా ప్రమాదాలకు ఒక కారణమని చెప్పవచ్చు. ఇక లైటింగ్ ఉన్నచోట అయినా సవ్యంగా లైట్లు వెలుగుతాయా అంటే ఎవ్వరూ కచ్చితంగా జవాబివ్వలేని పరిస్థితి.

– దేవిడ్ రాజు, దివాన్‌చెరువు

ట్రాఫిక్ పోలీసులు ఉండాలి

జాతీయ రహదారిపై నిత్యం అనేక వాహనాలు రయ్‌మంటూ దూసుకుపోతుంటాయి. ఆ సమయంలో పక్క రోడ్ల నుంచి జాతీయ రహదారి పైకి వెళ్లే వాహనాలే తరచూ ప్రమాదాలకు గురవుతున్నాయి. వీటిని నియంత్రించేలా జంక్షన్ల వద్ద సిగ్నల్స్‌తో పాటు పోలీసులను నియమించాలి.

– ఎస్.సత్తిరాజు, రాజానగరం

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అనపర్తి: కుతుకులూరు, అనపర్తి 11 కేవీ లైన్‌లో చెట్ల కొమ్మల తొలగింపు నిమిత్తం శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని రాజమహేంద్రవరం ఈఈ దాట్ల శ్రీధర్‌వర్మ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ పీరారామచంద్రపురం, దుప్పలపూడి ఇండస్ట్రియల్, స్థానిక ఇందిరానగర్, మార్కండేయపురం, మెయిన్‌రోడ్డు, శేషగిరిరావుపేట, కెనాల్‌రోడ్డు, అనపర్తి శివారు కొత్తూరు, బాబానగర్, శాంతిపురం, వెంకటరత్నాపురం, శేషగిరిరావుపేట, బుల్లియ్యగారి తోట, మండలంలోని కొప్పవరం, లక్ష్మీనరసాపురం, మహేంద్రవాడ, దుప్పలపూడి, రామవరం, పులగుర్త, కుతుకులూరు, పెడపర్తి, పొలమూరు, ఇండస్ట్రియల్ ప్రాంతాల్లో సరఫరా ఉండదన్నారు. దీనికి వినియోగదారులు సహకరించాలని ఈఈ కోరారు.

గుండెపోటుతో వీఆర్వో మృతి



మద్ద వెంకన్న (ఫైల్)

మధురపూడి: మండలంలోని కోటి గ్రామం వీఆర్వో మద్ద వెంకన్న (45) బుధవారం ఉదయం 11 గంటలకు గుండెపోటుతో మృతి చెందారు. జగ్గంపేట నియోజకవర్గం అచ్యుతాపురానికి చెందిన ఆయన కోటిలో రెండున్నరేళ్లుగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

వైఎస్సార్ సీపీతోనే ప్రతి ఇంటా వెలుగులు

- ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి
- రూ. 2.40 కోట్లతో మంచినీటి పథకాలకు శంకుస్థాపన

అనపర్తి: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంటికీ సంక్షేమ వెలుగులు వచ్చాయని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. అనపర్తి శివారు కొత్తూరు, దుప్పలపూడి గ్రామాల్లోని జగనన్న కాలనీల్లో రూ. 2.40 కోట్లతో మంచినీటి పథకాలకు ఎమ్మెల్యే బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కళ్లలో ఆనందం చూడాలనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని అన్నారు. పల్లెల సమగ్రాభివృద్ధికి బాటలు వేస్తున్నారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌ను ఆశీర్వదించాలన్నారు. అనంతరం దుప్పలపూడిలో రూ.1.05 కోట్లు, కొత్తూరులో రూ1.30 కోట్లతో తాగునీటి పథకం పనులకు శంకుస్థాపన చేశారు. జెడ్పీటీసీ సత్తి గీతావరలక్ష్మి, ఎంపీపీ అంసూరి సూర్యనారాయణ, సర్పంచ్ వారా కుమారి, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి, పార్టీ గ్రామ కమిటీ కన్వీనర్ నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, దుప్పలపూడి ఉప సర్పంచ్ వల్లభశెట్టి పద్మిని, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్లు వల్లభశెట్టి రామ సతీష్, సత్తి గంగిరెడ్డి, వైస్ ఎంపీపీ కర్రి దాసు పాల్గొన్నారు. అనంతరం రామవరంలో ఎంపీ నిధులు రూ.10 లక్షలతో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘ సామాజిక భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఏఎంసీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి, సర్పంచ్ గిరడా గంగాభవానీ పాల్గొన్నారు.

పేదల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టిందని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. అనపర్తి జెడ్పీ బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందుతున్నాయన్నారు.



దుప్పలపూడిలో తాగునీటి పథకం శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి

అభివృద్ధి పనులకు శ్రీకారం

రంగంపేట: మండలంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి శ్రీకారం చుట్టారు. జి.దొంతమూరులో రూ.9 లక్షలు, ఎస్టీ రాజాపురంలో రూ.17 లక్షలతో మల్టీపర్పస్ భవనాలకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దొంతమూరులో రజకుల కోరిక మేరకు సామాజిక భవనం నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. ఎస్టీ రాజాపురం శివారు గోవిందరాజాపురం ఎస్సీ కాలనీలో పాఠశాల శిథిలావస్థలో ఉండడంతో ప్రజల మేరకు అదనపు గదుల నిర్మిస్తున్నామన్నారు. ఈ భవనాల నిర్మాణానికి ఎంపీ నిధులు మంజూరు చేసి సహకరించిన ఎంపీ మార్గాని భరత్‌రామ్‌కు ధన్యవాదాలు తెలిపారు. జెడ్పీటీసీ పేపకాయల రాంబాబు, జెడ్పీ కో–ఆప్షన్ సభ్యుడు లంక చంద్రన్న, సర్పంచులు గోలి రమణ, అడ్డాల పద్మ, ఎంపీటీసీ సభ్యులు గోలి వెంకటకృష్ణ, పప్పు వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర చేనేత విభాగం కార్యదర్శి పాలాటి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సూర్యదేవుని సన్నిధిలో పూజలు

పెదపూడి: జి.మామిడాడలోని సూర్యనారాయణమూర్తి స్వామివారి 11వ వార్షికోత్సవ సప్తాహాలు వైభవంగా నిర్వహించాలని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. సప్తాహాల్లో భాగంగా ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి, ఆయన సతీమణి ఆదిలక్ష్మి దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. వైస్ ఎంపీపీ ద్వారంపూడి పద్మారెడ్డి, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు కర్రి శ్రీవెంకటరెడ్డి, ఉత్సవ కమిటీ ప్రతినిధులు కొవ్వూరి ప్రభాకర్‌రెడ్డి, నల్లమిల్లి సుబ్రహ్మణ్యేశ్వరరెడ్డి, మేడపాటి మధుప్రకాశ్‌రెడ్డి, నల్లమిల్లి వేణురెడ్డి పాల్గొన్నారు.



జి.మామిడాడలో స్వామివారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే దంపతులు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



రంపయర్రంపాలెంలో మహిళలకు ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

- ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు
- రంపయర్రంపాలెం, కాట్రావులపల్లి గ్రామాల్లో గడప గడపకూ..
- బిక్కవోలులో ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి పర్యటన

గోకవరం: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. గోకవరం మండలం రంపయర్రంపాలెం, జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామాల్లో బుధవారం ఆయన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ప్రభుత్వ పథకాలు వివరించారు. అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు అందని వారు ఉంటే సచివాలయాల్లో సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జనరంజక పాలన అందిస్తున్నారన్నారు. గత టీడీపీ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని వాటిని కూడా అమలు చేస్తోందన్నారు. అనంతరం రంపయర్రంపాలెంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. తొలుత కాట్రావులపల్లి వాటర్ ట్యాంక్ వద్ద వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ నేత జ్యోతుల రామస్వామి, మండల కన్వీనర్ పాటి రాంబాబు, సచివాలయ మండల కన్వీనర్ దాసరి రమేష్, సొసైటీ అధ్యక్షుడు గాజింగం సత్తిబాబు, సీనియర్ నాయకుడు సుంకర వీరబాబు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కర్రి సూరారెడ్డి, ఎంపీటీసీలు పాటి నాగమణి, గండికోట వీరవెంకటరమణ, ఉప సర్పంచ్ దాకారపు ధర్మరాజు, దాసరి సతీష్‌బాబు పాల్గొన్నారు.



బిక్కవోలులో లబ్ధిదారుకు పథకాల బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి

బిక్కవోలు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. బుధవారం బిక్కవోలు గ్రామ జువ్వలదొడ్డి ప్రాంతంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. జువ్వలదొడ్డిలో కొన్నేళ్లుగా తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని, మంగళవారం రూ.1.33 కోట్లతో 3 లక్షల లీటర్ల కెపాసిటీ కలిగిన వాటర్ ట్యాంకు ప్రారంభించడంతో సమస్య తీరిందంటూ గ్రామస్తులు ఎమ్మెల్యేకు హారతులు పట్టారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో దాదాపు 99 శాతం హామీలను నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌దేనన్నారు. గత టీడీపీ ప్రభుత్వం పథకాల పేరిట ప్రజాధనాన్ని దోచుకుందన్నారు. వైఎస్సార్ సీపీ హయాంలో నేరుగా లబ్ధిదారులకే పథకాల లబ్ధి అందుతుందన్నారు. ఇది ప్రభుత్వ పారదర్శక పాలనకు నిదర్శమన్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ జంగావీర వెంకట సుబ్బారెడ్డి, సర్పంచ్ సరెళ్ల సుమలత, పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ రొంగల అప్పాజీ, వైఎస్సార్ సీపీ నాయకులు గువ్వల సత్తిరెడ్డి, గొర్రెల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చెరువుల్లో చేప పిల్లల విడుదల

రంగంపేట: ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజనలో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లోని చెరువుల్లో బుధవారం చేప పిల్లలను వదిలారు. సుభద్రంపేట పెద్ద చెరువులో జెడ్పీటీసీ పేపకాయల రాంబాబు ఈ కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వడిశలేరు, రంగంపేట, పెదరాయవరం, దొడ్డిగుంట, వెంకటాపురం, సుభద్రంపేట గ్రామాల్లోని మైనర్ ఇరిగేషన్ చెరువుల్లో 40,300 చేప పిల్లలను విడుదల చేశామన్నారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రిమ్మలపూడి వెంకటేశ్వరరావు, సుభద్రంపేట సర్పంచ్ కూటి సాయితాతారావు, మత్స్యశాఖ అభివృద్ధి అధికారి డి.గోపాలరావు, సిబ్బంది పి.శ్రీమునికాంత్, డి.విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

బిక్కవోలు: స్థానిక లింగాల చెరువులో మత్స్య శాఖ ఆధ్వర్యంలో చేప పిల్లలు విడుదల చేశారు. మత్స్యశాఖ అభివృద్ధి అధికారి డి.గోపాలరావు మాట్లాడుతూ ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన ద్వారా మైనర్ ఇరిగేషన్ చెరువుల్లో 27,600 చేప పిల్లను విడుదల చేశామన్నారు. తద్వారా మత్స్యకారుల జీవనోపాధి పెరుగుతుందన్నారు. ఎంపీటీసీ జంపా వెంకటలక్ష్మి, గొర్రెల రామకృష్ణ పాల్గొన్నారు.



సుభద్రంపేట చెరువులో చేప పిల్లలు వదులుతున్న జెడ్పీటీసీ రాంబాబు తదితరులు

గోకవరం: మండలంలోని పలు మైనర్ ఇరిగేషన్ చెరువుల్లో బుధవారం మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేప పిల్లలను విడిచి పెట్టారు. మండలంలోని కొత్తపల్లి, గుమ్మళ్లదొడ్డి తదితర గ్రామాల్లోని చెరువుల్లో కోరుకొండ మత్స్య శాఖ సహాయ తనిఖీ అధికారి కె.హరీష్ ఆధ్వర్యంలో చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా మత్స్యశాఖ సహాయ తనిఖీ అధికారి హరీష్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజనలో భాగంగా జగ్గంపేట నియోజకవర్గంలోని 17 మైనర్ ఇరిగేషన్ చేరువుల్లో 94,700 చేపపిల్లలను విడుదల చేసినట్టు తెలిపారు.



కొత్తపల్లి చెరువులోకి చేప పిల్లలను వదులుతున్న మత్స్యశాఖ అధికారులు

ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం

సీతానగరం: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టిబాబు ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బాలికలు విద్యనభ్యసిస్తేనే సమాజాభివృద్ధి జరుగుతుందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.హరేరామకృష్ణ మాట్లాడుతూ కుటుంబానికి మూలమైన స్త్రీ, రాజకీయ ఆర్థిక, సాంస్కృతిక పునాదులతో ఆత్మవిశ్వాసంతో మెలగాలన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎం.సుధామయి మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి పిలుపునిచ్చిన విధంగా బాలికలు ఆరోగ్యంగా ఆనందంగా తమ భావిజీవితాన్ని గడపడానికి విద్య అనే ఆయుధం అత్యంత అవసరమన్నారు. కళాశాల ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్, ఎన్ఎస్ఎస్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు వాణి, వెంకటేష్, ఫణీంద్ర కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టిబాబు

పేదల సంపూర్ణ ఆరోగ్యమే ధ్యేయం

రంగంపేట: పేదల సంపూర్ణ ఆరోగ్యమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని జెడ్పీటీసీ సభ్యుడు పేపకాయల రాంబాబు అన్నారు. కోటపాడులోని మండల ప్రాథమికోన్నత పాఠశాల వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.రాజమహేంద్రవరం నుంచి వచ్చిన వైద్యులు షమీమ్కుమార్, గంగాధర్, శ్రీవైష్ణవి, ఇందిర తదితరులు 608 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు లంక చంద్రన్న, మండల ప్రత్యేకాధికారి పి.సత్యరమేష్, పార్టీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రిమ్మలపూడి వెంకటేశ్వరరావు, పీహెచ్‌సీ డాక్టర్ జి.రామ్‌భాస్కర్, సర్పంచ్ గవరసాని లక్ష్మీదుర్గ పాల్గొన్నారు.

బిక్కవోలు: రంగాపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సర్పంచ్ గండికోట వీరభద్రరావు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పీహెచ్‌సీ వైద్యుడు రాజీవ్ పాల్గొన్నారు.

పెదపూడి: వేంద్రలో సర్పంచ్ కోసూరి వాసు అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ పి.విజయభాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి 40 లక్షల కుటుంబాలకు ఆరోగ్య సురక్ష ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు. వైద్య నిపుణులు ఎస్‌యూ శిరీష, బి.సురేఖ, సుభాష్, రోజా తదితరులు మొత్తం 550 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు అందించారు. ఎంపీటీసీ సభ్యుడు ఆచంట త్రిమూర్తులు, మండల రైతు వ్యవసాయ సలహా మండల కమిటీ చైర్మన్ నర్ల సాంబమూర్తి, సచివాలయ కార్యదర్శి ఎం.చిన్ని, వీఆర్వో లంక కుమార్ పాల్గొన్నారు.



రంపయర్రంపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయం

గోకవరం: ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. మండలంలోని రంపయర్రంపాలెంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల వద్దకే ప్రభుత్వ వైద్య సేవలు అందించి ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ నేత జ్యోతుల రామస్వామి, మండల కన్వీనర్ పాటి రాంబాబు, సచివాలయ మండల కన్వీనర్ దాసరి రమేష్, సొసైటీ అధ్యక్షుడు గాజింగం సత్తిబాబు, సుంకర వీరబాబు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కర్రి సూరారెడ్డి, ఎంపీటీసీలు పాటి నాగమణి, గండికోట వీరవెంకటరమణ, ఉప సర్పంచ్ దాకారపు ధర్మరాజు పాల్గొన్నారు.



కోటపాడులో రోగులకు మందులు అందజేస్తున్న జెడ్పీటీసీ రాంబాబు

సీతానగరం: మండలంలోని సింగవరంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంలో 622 మందికి వైద్య సేవలు అందించారు. పీహెచ్‌సీ డాక్టర్ ఏవీకే చైతన్య, డాక్టర్ రాజు, డాక్టర్ ఏసురాణి, క్యాన్సర్ వ్యాధి నిపుణులు డాక్టర్ జీవీఎల్ శ్వేత, జనరల్ మెడిసిన్ స్పెషలిస్ట్ డాక్టర్ ఓవిరాల అరవింద్ పాల్గొన్నారు. 27 మందిని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు రిఫర్ చేశారు. 152 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 120 మందికి కళ్ల జోళ్లు అవసరమని గుర్తించారు. అలాగే ముగ్గురికి క్యాటరాక్ట్ ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం స్టాల్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, ఎంపీటీసీ కుమ్మరశెట్టి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు చల్లమళ్ల సుజీరాజు, అంబటి రమణ, మట్ట శ్రీనివాస్, పరిమి వీర్రాజు, వెంకట రమణ, పంచాయతీ కార్యదర్శి వీరేంద్ర పాల్గొన్నారు.

మధురపూడి: కోరుకొండ మండలం గాదరాడలో జరిగిన వైద్యశిబిరంలో పలువురికి వైద్యసేవలు అందించారు. అవసరమైన వారికి పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు.

భూరక్ష రీసర్వేకు సహకరించాలి

పెదపూడి: జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష రీసర్వేకు రైతులంతా సహకరించాలని రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ కె.రామచంద్రారెడ్డి తెలిపారు. వేంద్రలో సర్పంచ్ కోసూరి వాసు అధ్యక్షతన జగనన్న శాశ్వత భూహక్కు రీసర్వే ప్రక్రియపై అవగాహన సమావేశం బుధవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ గ్రామంలో రీసర్వే త్వరలో ప్రారంభిస్తారన్నారు. రీసర్వే చేపట్టే వీఆర్వో ఇతర అధికారుల బృందానికి అవసరమైన సమయంలో ధ్రువపత్రాలను రైతులు అందజేయాలన్నారు. ప్రస్తుతం ఏపీత్రయం, రామేశ్వరం గ్రామ పంచాయతీల్లో రీసర్వే జరుగుతుందన్నారు. మండల సర్వేయర్ సత్యనారాయణమూర్తి, ఆర్ఐ ఎం.త్రివేణి, మాజీ సర్పంచ్ నర్ల సాంబమూర్తి, వీఆర్వో లంక కుమార్ పాల్గొన్నారు.

సంతాప సభ

సీతానగరం: చినకొండేపూడి పంచాయతీ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ జి.నాగ సత్యసాయి సంతాప సభ బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కె.రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సత్యసాయి చిత్రపటానికి ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు పెదపాటి డాక్టర్ బాబు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కోండ్రపు ముత్యాలు, పార్టీ నాయకుడు చల్లమళ్ల సుజీరాజు, ఈవోపీఆర్డీ మూర్తి తదితరులు పుష్పాంజలి ఘటించారు.